783) శ్రీ

ప|| దైవకృతమెవ్వరికి దప్పింపరాదనుచు | భావించి జనులాడుపలుకు నిజమాయ ||

చ|| కందునకు బెడబాసి చందురుడింతి ముఖ | చందురుడైన నది అందును గలిగె |
కందువగు చెలినొసలి కస్తూరి తిలకమను | కందు ముఖచంద్రునకుగడు నందమాయ ||

చ|| జలజములు శశిచేత నులికి యీకాంతకుచ | జలజంబులైన నది సరుసనే కలిగె |
లలితమగు ప్రాణవల్లభుని సురతాంకమున | విలువనేయగరాని విదియ చందురులు ||

చ|| తీగె బహుజలజములకు దెమలి కామినిమేను | దీగె యయ్యిన నదియుదిరుగ మరికలిగె |
ఈ గతుల దిరువేంకటేశ్వరుని సమసురత | యోగంబు వలన ఘర్మోదకశ్రీలు ||